


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం | 20 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08


# పంచాయతీల ప్రగతిలో సర్పంచ్‌లు కీలకం

## తాగునీటి ఇబ్బందులుండొద్దు

### జిల్లా కలెక్టర్ కె.హరిత



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో :** గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల మైనారిటీ సంక్షేమ పాఠశాలలో ఆసిఫాబాద్, కెరమెరి, తిర్యాణి మండలాల నూతన సర్పంచ్ లకు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లదే కీలక భూమిక ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే పలు సంక్షేమ పథకాల అమలులో అర్హులకు అందేలా గ్రామ ప్రథమ పౌరుడిగా కృషి చేయాలని తెలిపారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, ఇంటి పన్నుల వసూలు అంశాలను పర్యవేక్షించాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనులు వేగంగా ..మిగతా 2లో



# పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలి

## అత్యవసరమైతే తప్ప ఇంటికి అనుమతించొద్దు

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, అక్షిత బ్యూరో:** వచ్చే నెల 14 నుండి పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులపై ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థుల సన్నద్ధతపై మండల విద్యాధికారులు, ప్రత్యేక అధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న నెల రోజులు పదో తరగతి విద్యార్థులకు చాలా కీలకమన్నారు. అందువల్ల ప్రతి వారం ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన పాఠశాలలను విధిగా సందర్శించి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. రానున్న నెల రోజుల పాటు ఉపాధ్యాయులకు, విద్యాశాఖ సిబ్బందికి సెలవులు రద్దు చేయాలని, అత్యవసరమైతే వారి స్థానంలో మరొకరికి బాధ్యతలు అప్పగించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా ప్రత్యేక తరగతులకు హాజరు అయ్యేలా, వారు పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూడాలన్నారు. హాస్టల్లో ఉండే విద్యార్థులను అత్యవసరమైతే తప్ప ఇంటికి వెళ్లేందుకు అనుమతించకూడదని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందిస్తూ ప్రత్యేక ..మిగతా 2లో

# ఉన్నత లక్ష్యంతో ఉజ్వల భవిష్యత్తు

## పరీక్షలకు చదువుపై పూర్తి ఏకాగ్రత పెట్టాలి

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. గురువారం కలెక్టర్ పుల్కల్ మండలం గొంగ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సింగూర్ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. గొంగ్లూరు ..మిగతా 2లో

# పేదోడి ఆత్మగౌరవం ఇళ్లు

## స్వంతింటి కలకు సాకారం

### ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** వేములపల్లి మండలం సల్కునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులు పగిళ్ళ నాగమ్మ- దుర్గయ్య, మిర్యాలగూడ మండలం తకెళ్ళపాడు గ్రామానికి చెందిన లబ్ధిదారులు చౌగాని వెంకన్నకు చెందిన నూతన ఇందిరమ్మ ఇళ్ళను గురువారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు వారి కుటుంబ ..మిగతా 2లో

# మౌళిక వసతుల కల్పనకు కృషి

## సమన్వయంతో పనిచేస్తే సక్సెస్

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్, అక్షిత బ్యూరో :** స్కూల్స్ స్వయం సహాయక సంఘాల భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. గురువారశీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి అన్ని మండలాల ఏంపిడిఓ లతో సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో కంపౌండ్ వాల్ ..మిగతా 2లో

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
శుక్రవారం |20| ఫిబ్రవరి | 2026

## పంచాయతీల ప్రగతిలో సర్పంచ్‌లు కీలకం



**మొదటి పేజీ తరువాయి...**

జరిగేలా చర్యలు చేసుకోవాలని, పలు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి అయ్యేలా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా కార్యచరణ రూపొందించుకోవాలని, గ్రామాలలో జరిగే సంక్షేమ పథకాలు, పంచాయతీరాజ్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి అతనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలంలో పనులు పూర్తి చేసి వచ్చే విద్య సంవత్సరానికి వినియోగంలోకి వచ్చే విధంగా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, డివిజనల్ పంచాయతీ అధికారులు ఉమర్ హుస్సేన్, హరి ప్రసాద్, రిసోర్స్ పర్సన్లు, సర్పంచ్ లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి ఆత్మగౌరవం ఇళ్లు





**మొదటి పేజీ తరువాయి...**

సభ్యులు ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర సంవత్సరాలలో మిర్యాలగూడ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద కుటుంబాల సొంత ఇంటి కలను నెరవేర్చామని అన్నారు. అతి త్వరలోనే మిర్యాలగూడ పట్టణంలో కూడా 2500 ఇళ్లకు శ్రీకారం చుట్టబోతున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం పక్కకు పెట్టి కమిషన్ ల కోసం రాష్టాన్ని అప్పుల కుప్పగా చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ళలాంటి అనేక సంక్షేమాలను పేద ప్రజలకు అందించి వారి అందరి ఆశీస్సలున్నయన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్, మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి నిరాజనాలు పలికి అధిక స్థానాల్లో ఆశీర్వధించారని అన్నారు.

కార్యక్రమంలో సల్కునూర్ సర్పంచ్ సతీష్, తకెళ్ళపాడు సర్పంచ్ చిటికల సుజాత, కాంగ్రెస్ నాయకులు డి. స్కై ల్యాబ్ నాయక్, జి. నరేందర్, వెంకన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌళిక వసతుల కల్పనకు కృషి

**మొదటి పేజీ తరువాయి...**




నిర్మాణ పనులు, పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి మరియు మహిళల సాధికారతకు తోడ్పడే స్వయం సహాయక సంఘాల భవన నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మన ఊరు--మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో తరగతి గదులు, శౌచాలయాలు, తాగునీటి సదుపాయాలు, కాంపౌండ్ వాల్స్ వంటి మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని సురక్షితంగా ఉంచడం, అనధికార ప్రవేశాలను నిరోధించడం, విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రధాన లక్ష్యంగా ఈ నిర్మాణాలు చేపట్టాలని, అన్ని సౌకర్యాలు కల్పించడం వల్ల పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెరగడంతో పాటు,



తల్లిదండ్రుల్లో విశ్వాసం మరింత బలపడుతుందని అన్నారు.

అదేవిధంగా మహిళల ఆర్థిక స్వావలంబనను పెంపొందించేందుకు స్వయం సహాయక సంఘాలకు ప్రత్యేక భవనాల నిర్మాణం చేపట్టబడిందని, ఈ భవనాలలో సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, ఆదాయోపాధి కార్యకలాపాలకు ఉపయోగపడనున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో మహిళల భాగస్వామ్యం మరింత బలపడుతుందని, నిధులు మంజూరై మొదలు పెట్టని భవన నిర్మాణ పనులను ప్రారంబించాలని అన్నారు. అధికారుల సమన్వయంతో నిర్మాణ పనులు నిర్దిష్ట గడువులో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి, పారదర్శకతతో అమలు చేయాలని అన్నారు. పనుల పురోగతిపై మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, జిల్లా పంచాయతి అధికారి జయసుధ, జిల్లా విద్యా శాఖాదికారి రేణుకా దేవి, పంచాయతి రాజ్ ఇ ఇ ఉమేష్ కుమార్, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యంతో ఉజ్వల భవిష్యత్తు

**మొదటి పేజీ తరువాయి...**

జెడ్పీ ఉన్నత పాఠశాలలో తరగతి గదులు, వాష్ రూములు, పాఠశాల ఆవరణ, తదితరాలను పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. భోజనం నాణ్యత, మెనూ వివరాలను తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన కలెక్టర్, రోజువారీ స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నారా, స్నాక్స్ అందిస్తున్నారా అని ప్రశ్నించగా, విద్యార్థులు తరగతులు సక్రమంగా జరుగుతున్నాయని, స్నాక్స్ ఇస్తున్నారని తెలిపారు. పరీక్షలుసమీపిస్తున్నందున సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని హితవు పలికారు. పాఠశాలలోని మరుగుదొడ్లను పరిశీలించిన కలెక్టర్, శుభ్రత లోపంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిరోజు మరుగుదొడ్లు శుభ్రం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సింగూర్ గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులను



పలకరించి పాఠ్యాంశాల పురోగతిపై ప్రశ్నించారు. సిలబస్ పూర్తిచేసి, పునరావృతం ద్వారా మెరుగైన ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రోత్సహించారు. అనంతరం బస్వాపూర్ గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనుల పురోగతిని పరిశీలించారు. పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తహసీల్దార్, పంచాయతీ సెక్రటరీ, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలి



**మొదటి పేజీ తరువాయి...**

తరగతులను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. అడిషనల్ కలెక్టర్, జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను ఎలా సిద్ధం చేస్తున్నారో ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఇప్పటికే రెండు మోడల్ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఆ పరీక్షల ప్రగతి నివేదిక ప్రకారం వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి నూరు శాతం ఫలితాలు వచ్చేలా చూడాలని విద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలో పీఎం శ్రీ కార్యక్రమం కింద ఎంపికైన పాఠశాలల్లో పెండింగ్ బిల్లుల అంశంపై విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ట్రెజరీ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడితో కలిసి సమీక్షించారు. వేతన బిల్లులు మినహా అన్ని రకాల చెల్లింపులు వెనువెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్ ట్రెజరీ అధికారులు ప్రధానోపాధ్యాయులు సమర్పించిన బిల్లులను వెంటనే ఆడిట్ చేసి ఆమోదం కోసం పంపించాలన్నారు. వివిధ పాఠశాలల్లో వాననీటి సంరక్షణ గుంతల నిర్మాణాన్ని వేగవంతం చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, పాఠశాలల ప్రత్యేక అధికారులు, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# మట్టి పరీక్ష పంటల అభివృద్ధికి తొలి అడుగు

**రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి,**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** వ్యవసాయ రంగంలో రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచడం ద్వారా అధిక దిగుబడులు సాధించడంతో పాటు రైతులకు మెరుగైన లాభాలు అందుతాయని,ఈ లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి అన్నారు.

గురువారం రైతు కమిషన్ బృందం నాగర్ కర్నూల్ జిల్లా లోని అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని వంగూర్ మండలంలోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి నేతృత్వంలో కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని గ్రామంలోని రైతు వేదిక వద్ద రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యత, నేల నాణ్యత ఆధారంగా ఎరువుల వినియోగ విధానం, సేంద్రియ వ్యవసాయం ప్రయోజనాలపై వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. అనంతరం మినీ కిట్ల పంపిణీ, భూసార పరీక్షలకు సంబంధించిన పరికరాలను రైతులకు పంపిణీ చేశారు.

రైతుల నిర్దేశించి రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి మాట్లాడుతూ....., పంటల అభివృద్ధి మరియు అధిక దిగుబడుల సాధనలో మట్టి పరీక్ష అత్యంత కీలకమని రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి పేర్కొన్నారు. రైతులు పంటలు విత్తే ముందు తప్పనిసరిగా తమ భూముల మట్టి పరీక్ష చేయించుకోవాలని ఆయన సూచించారు.మట్టి పరీక్ష ద్వారా భూమిలో ఉన్న పోషక పదార్థాల స్థాయి, పిహెచ్ విలువ, సేంద్రియ పదార్థాల శాతం వంటి కీలక వివరాలు తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ సమాచారం ఆధారంగా సరైన ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ మరియు తగిన పంటల ఎంపిక చేయడం సులభమవుతుందని అవసరానికి మించి ఎరువులు వేయడం వల్ల రైతులకు ఆర్థిక నష్టం కలగడంతో పాటు భూమి సారంపై కూడా ప్రతికూల ప్రభావం ఉంటుందని ఆయన హెచ్చరించారు. మట్టి పరీక్ష ద్వారా అవసరమైన ఎరువులనే వినియోగించడం సాధ్యమవుతుందని, దీనివల్ల ఖర్చులు తగ్గి దిగుబడి పెరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో రైతుల ఆదాయాన్ని పెంచేందుకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం అవసరమని, అందులో మట్టి పరీక్ష కీలక పాత్ర పోషిస్తుందని, రైతులు ప్రభుత్వ వ్యవసాయ విభాగం ద్వారా అందుబాటులో ఉన్న మట్టి పరీక్ష సేవలను వినియోగించుకోవాలని, రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ ఖర్చులను తగ్గించి, స్థిరమైన వ్యవసాయ విధానాలను అనుసరించాలని చైర్మన్ కోదండరామిరెడ్డి పిలుపునిచ్చారు.

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ,.......... దేశ వ్యవసాయ రంగ అభివృద్ధిలో తొలి భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ కీలక పాత్ర పోషించారని , దూరదృష్టితోనే హరిత విప్లవానికి బలమైన పునాదులు పడినట్లు తెలిపారు. నేడు దేశంలో రెండు సంవత్సరాలకు సరిపడే ఆహార ధాన్యాల నిల్వలు ఉండటం ఆయన చేపట్టిన విధానాల ఫలితమేనని అన్నారు.



ఆధునిక వ్యవసాయ సాంకేతికతను ప్రోత్సహించడం, భారీ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వంటి అంశాలకు ఆయన ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. ముఖ్యంగా శ్రీశైలం డ్యాం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు వంటి ప్రాజెక్టుల నిర్మాణం వ్యవసాయ రంగానికి బలాన్ని ఇచ్చాయని వివరించారు. అదేవిధంగా వ్యవసాయ పరిశోధనా సంస్థల స్థాపన ద్వారా రైతులకు శాస్త్రీయ పద్ధతులను అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఇదే తరహాలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా వంటి పథకాలతో పాటు, గత పది సంవత్సరాలుగా రైతులకు అందని వ్యవసాయ పనిముట్లను మళ్లీ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారని, రైతులకు అవసరమైన యూరియా ఎరువుల పంపిణీ సమర్థవంతంగా చేపడుతూ రైతులకు వ్యవసాయం లవ సాటిగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. నల్లమల్ల ప్రాంతమైన అచ్చంపేట నియోజకవర్గ ప్రాంతంలో ముఖ్యమంత్రి స్వగ్రామంలో రైతు కమిషన్ ఆధ్వర్యంలో చేపట్టిన భూసార పరీక్ష కార్యక్రమాలను చేపట్టడం ఆయన ప్రత్యేకంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ......, రసాయన ఎరువులను అధికంగా వాడడం వల్ల, కేవలం పంట దిగుబడి తగ్గిపోతుందని మాత్రమే కాదు, పెట్టుబడులు ఎక్కువగా ఖర్చవుతాయని, అలాగే మానవ ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదం కలగవచ్చని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. పంటలకు సరిపడే వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాల మేరకు ఎరువులను పంటలకు వినియోగించుకోవాలని, రైతులకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ కమిషన్ ఆధ్వర్యంలో చేపట్టిన భూసార పరీక్షలతో వ్యవసాయ రంగంలో మార్పులు వస్తాయని, రైతులకు లాభంతో పాటు నేల సాంద్రతను పెంచుకొని ఆరోగ్యకరమైన పంటల సాగు జరుగుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో కేవలం జడ్చర్ల పట్టణంలో మాత్రమే భూసార పరీక్షలు నిర్వహించే కేంద్రం ఉందని, భూసార పరీక్షలకు సమయం పడుతుందని ప్రభుత్వం గ్రహించి రైతుల వద్దకే పరీక్షలు నిర్వహించేలా నేడు రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ కమిషన్ రైతు కేంద్రాల వద్దకి భూసార పరీక్షలను తీసుకొచ్చిందని కలెక్టర్ తెలిపారు.

రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు కేవీ నర్సింహారెడ్డి, చెవిటి వెంకన్న యాదవ్,మరికంటి భవానీ రెడ్డి,భూమి సునీల్ ,రాంగోపాల్ రెడ్డి రాములు నాయక్ , గంగాధర్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను ఎరువుల వినియోగం భూసార పరీక్షలు పంటల దిగుబడి తదితర అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేపల్లి వెంకటేష్, రైతు సంక్షేమ కమిషన్ మెంబర్ సెక్రటరీ గోపాల్, వ్యవసాయ శాఖ అదనపు సంచాలకులు సుచిత్ర, రాష్ట్ర వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ సంధ్యారాణి, వ్యవసాయ ప్రధాన సైంటిస్ట్ డాక్టర్ బ్రజేంద్ర, డాక్టర్ రాంప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, వ్యవసాయ అధికారులు రేవతి, చంద్రశేఖర్, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## వేపూర్ గ్రామంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

**గ్రామ సర్పంచ్ నాగరాజు**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** హిందూ హృదయ సామ్రాట్, మారాట యోధుడు శ్రీ ఛత్రపతి శివాజీ జయంతి సంధర్బంగా కల్వకుర్తి మండల లోని వేపూర్ గ్రామంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు ,ఉపసర్పంచ్ కృష్ణయ్య,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ,వార్డు సభ్యులు వెంకటేష్ మరియు గ్రామ యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## మహిళా సంఘం బలోపేతంకు కృషి

**శ్రీ నిధి మేనేజర్ నాగరాజు**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామం సరస్వతీ మహిళా సంఘం సభ్యులకు శ్రీనిధి బ్యాంకు ద్వారా వారి యొక్క జీవనోపాదుల పై శ్రీనిధి నుండి లోను తీసు కొనుటకు లోన్ మంజూరు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యంగా శ్రీ నిధి మేనేజర్ నాగరాజు ,వివో ఏ వెంకటయ్య ,సంఘం అధ్యక్షురాలు సంజమ్మ, కార్యదర్శి చిట్టెమ్మ, మహిళా సంఘం సభ్యులు హాజరు కావడం జరిగింది గురించి.

## ధైర్యశాలి శివాజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

**మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల**

**శివాజీ యూత్ ఆధ్వర్యంలో పాపిరెడ్డిగూడ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** దీశాలి శివాజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేశంపేట మాజీ జెడ్పిటిసి సభ్యురాలు శ్రావణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ దార్శనిక నాయకుడు, వ్యూహాత్మక ఆలోచనాపరుడు మరియు స్వరాజ్య విజేత శివాజీ మహారాజు అని వివరించారు. ఆయన ధైర్యం మనకు స్ఫూర్తినిస్తుంది, ఆయన పాలన మనల్ని నడిపిస్తుందనీ అన్నారు. ఆయన ఆత్మగౌరవ స్ఫూర్తి మన సమాజాన్ని బలోపేతం చేస్తుంది అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య, ఉపసర్పంచ్ తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, తాండ్ర రమేష్ రెడ్డి, పర్వతాలు, నర్సింలు, యాదయ్య, కే నర్సింలు, వార్డ్ మెంబర్స్, సురేష్, నందు, రవి, శ్రీను, నరేందర్, ప్రవీణ్, చిన్న, ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ మెంబర్స్, గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సేవాభావంలో ముందుండాలి

**అందెకు సీనియర్ల సూచన**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** సేవా భావంతో పని చేస్తూ ప్రజల మన్ననలు చురగొనాలని కొత్తగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ ను సీనియర్ కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి లక్ష్మారెడ్డిలు ఎమ్మెల్యే సమక్షంలో సూచించారు. గురువారం షాద్నగర్ లో కొత్తగా ఎన్నికైన వైస్ చైర్మన్ అందే మోహన్ ను అభినందించిన వీరు ప్రజల కోసం పనిచేస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. యువకుడైన ఎమ్మెల్యే శంకర్ సారథ్యంలో అభివృద్ధి వైపు షాద్నగర్ తీసుకెళ్లాలని వారు అందే మోహన్ కు సూచించారు. సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించి ముందుకు సాగితేనే ప్రజలు సంతోషిస్తారని వివరించారూ. ఎంతో గొప్ప చరిత్ర కలిగిన షాద్ నగర్ కు వైస్ చైర్మన్ కావడం ఆనందకరమని అందేమోహన్ ను అభినందించారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ 397వ జయంతి వేడుకలు



**అక్షిత / కాశీబుగ్గ వరంగల్:** ఎనుమాముల లో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి నిర్వహించడం జరిగింది.గుండెకారి జగన్ మాట్లాడుతూ మన ప్రాంత ప్రజలకు ఏదైనా ఆపద వస్తే అన్నింటికీ తెగించి కత్తిపట్టి లక్ష్యం సాధించేంతవరకు వెనుకడుగు వేయని గొప్ప చరిత్ర వీర ఛత్రపతి శివాజీ

తన పరాక్రమంతో మొఘలులకు ముచ్చెమటలు పట్టించి అఖండ భారతానికి పునాదులు వేసిన భారతమాత ముద్దు బిడ్డ, హిందూ హృదయ సమ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన ఘన సంకల్పాన్ని, కర్తవ్య నిష్ఠను మరోసారి స్మరించుకుంటూ అందరికీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు కొడారి రవి , తెలంగాణ ఉద్యమ నాయకుడు రాం పెల్లి శ్రీనివాసా చారి , అంబి ప్రసాద్ , నాగేశ్వరరావు , రామ్ మోహన్ పలువురు యూత్ నాయకులు పాల్గొన్నారు .

## రైతుల సౌకర్యార్థం రైతు బజారులో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్.అక్షిత బ్యూరో:** గురువారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని రైతు బజారును ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు, విక్రయదారులతో రైతు బజారులోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవి, వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని కనీస వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతు బజారులో టాయిలెట్లు, షెడ్ల ఏర్పాటుతోపాటు నీటి సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచించారు. వర్షపు నీరు రైతు బజార్ లోకి రాకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్. అర్థ సుధాకర్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్, మార్కెటింగ్ అధికారి సారంగపాణి, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# 19 నెలల బాలుడి అద్భుత ప్రతిభకు అంతర్జాతీయ గుర్తింపు

**'సూపర్ టాలెంటెడ్ కిడ్' అవార్డులతో మెరిసిన చిన్నారి**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అభినందనలు**





**నిర్మల్, అక్షిత బ్యూరో,ఫిబ్రవరి 19:** నిర్మల్ జిల్లాకు చెందిన సౌజన్య--రాకేశ్ దంపతుల 19 నెలల కుమారుడు అరుదైన ప్రతిభను ప్రదర్శించి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాడు. కేవలం 36 సెకన్లలో 50 మీటర్ల దూరాన్ని పూర్తి చేసి అందరి ప్రశంసలు అందుకున్న ఈ బాలుడు సంస్థల నుంచి 'సూపర్ టాలెంటెడ్ కిడ్' అవార్డులు అందుకున్నాడు.

ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం తన ఛాంబర్‌లో బాలుడిని, అతని తల్లిదండ్రులను అభినందించారు. శాలువాతో సన్మానించి, మెడల్స్ మరియు సర్టిఫికెట్లు సాధించడం జిల్లాకు గర్వకారణమని కొనియాడారు. బాలుడి ప్రతిభను అభివృద్ధి పరచేందుకు కుటుంబ సభ్యులు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తన కార్యాలయంలో బాలుడికి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్న వయసులోనే విశేష ప్రతిభ కనబరిచిన ఈ బాలుడు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అధికారులు ఆకాంక్షించారు.



## ఫణిగిరిలో నూతన 11 కెవి టౌన్ ఫీడర్ ప్రారంభం

**33/12 కెవి సబ్ స్టేషన్ లో అదనపు ఫీడర్ ఏర్పాటు**

**ఓల్టేజ్ సమస్యలకు చెక్ విద్యుత్తు అంతరాయాలకు నియంత్రణ**

**గృహ వాణిజ్య రంగాలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా**

**గ్రామ అభివృద్ధికి నిరంతర విద్యుత్ కీలకం**

**ఫణిగిరి గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి**



**నాగారం అక్షిత న్యూస్ :** మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉన్న 33/12 కెవి సబ్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన 11 కెవి ఫణిగిరి టౌన్ ఫీడర్ ను గురువారం గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై స్విచ్ ఆన్ చేసి ఫీడర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతర విద్యుత్ సరఫరా అత్యంత అవసరం అని తెలిపారు. ఫణిగిరి టౌన్ పరిధిలో రోజు రోజుకు విద్యుత్తు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో కొత్త 11 కెవి ఫీడర్ ప్రారంభం ద్వారా ఓల్టేజ్ సమస్యలు తగ్గి, తరచు ఎదురయ్యే విద్యుత్తు అంతరాయాలు నియంత్రణలోకి వస్తాయని అన్నారు. గృహ, వాణిజ్య మరియు చిన్న తరహా వ్యాపార కార్యకలాపాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. అలాగే విద్యుత్తు శాఖ అధికారులు ప్రజల అవసరాలను గుర్తించి సమయోచితంగా చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. గ్రామ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ ఎల్. శ్రీనివాస్, ఏఈ ఎన్. మహేంద్ర కుమార్, లైన్మెన్ విద్యాసాగర్, ఏఎల్ఎంలు మల్లేష్, కృష్ణ, కాంట్రాక్టర్ రఘు, రామస్వామి, ఎస్ఎస్ ఆపరేటర్ మౌలానా, విద్యుత్ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత నావికాదళంలో అగ్నివీర్ నియామకాలు

**గుంటూరులో ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ**

**యువతకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పిలుపు**



**నిర్మల్, అక్షిత బ్యూరో,ఫిబ్రవరి 19:** దేశసేవ చేయాలనుకునే యువతకు భారత నావికాదళంలో అగ్నివీర్ నియామకాలు మంచి అవకాశమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అగ్నిపథ్ పథకం కింద అగ్నివీర్ వాయు (ఎయిర్) ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ--2026కు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైందని ఆయన వెల్లడించారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఎటువంటి ఆన్‌లైన్ దరఖాస్తు అవసరం లేకుండానే నేరుగా రిక్రూట్మెంట్ ర్యాలీలో పాల్గొనవచ్చని స్పష్టం చేశారు. ర్యాలీకి హాజరయ్యే అభ్యర్థులు విద్యార్హతలు, జనన ధృవీకరణ తదితర అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆరు సెట్ల జిరాక్స్ ప్రతులు, పది పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు వెంట తీసుకురావాలని సూచించారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ రిక్రూట్మెంట్ ర్యాలీ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో

జరగనుంది. మహిళా అభ్యర్థులకు మార్చి 9న, పురుష అభ్యర్థులకు మార్చి 15న ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హతలు, వయోపరిమితి, విద్యార్హతలు తదితర పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దేశసేవలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కోరారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**కరీంనగర్, అక్షిత బ్యూరో:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల జై భవాని వీర శివాజీ సేన ఆధ్వర్యంలో గురువారం రోజున హిందూ హృదయ సామ్రాట్, భరతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల జెండా గద్దె ప్రాంగణం వద్ద ఈ వేడుకలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివాజీ సేన నేతలు మాట్లాడుతూ హైందవ ధర్మ స్థాపన కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసిన యోధుడు , హిందుత్వమే నినాదంగా , స్వధర్మమే ప్రధానంగా భారతజాతిలో స్వాభిమానాన్ని నింపిన వీరుడు , భవాని మాత ఆజ్ఞతో భారత జాతిని ముష్కరుల నుండి రక్షించిన ధీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. చత్రపతి శివరాజ్ మహారాజ్ జయంతి సందర్భంగా హిందూ బంధువులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానంతరం తిమ్మాపూర్ మండల జై భవాని వీర శివాజీ సేన, ఫ్రీడమ్ ఫైటర్స్ స్ఫూర్తి స్థల్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా చిందం నరసయ్య, అధ్యక్షులుగా కొత్తూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కన్నం సాయి కృష్ణ, ఉపాధ్యక్షులుగా కొట్టాల శ్రీనివాస్, కాదర్ల శ్రీనివాస్, కురుక్కల స్వామి, కార్యదర్శులుగా చిందం అంజి, జంగపల్లి వినయ్, బుట్టి వెంకటేష్, ఎలుక మురళి, కోశాధికారిగా వంగల మధు, సంయుక్త కార్యదర్శులుగా వకులభరణం శ్రీధర్, దామోదరాచారి, దురిశెట్టి మురళి, నేదునూరప్రదీప్, ప్రచార కార్యదర్శిగా గర్షకుర్తి ప్రదీప్ లతోపాటు ముఖ్య సలహాదారులుగా బొంతల కళ్యాణ్ చంద్ర, దురిశెట్టి సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శివాజీ సేన అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు కొత్తూరి శ్రీనివాస్, కన్నం సాయి కృష్ణలు మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలంలోనే ప్రప్రపథంమంగా ఏర్పాటు చేసిన శివాజీసేనలో బాధ్యతలు నిర్వర్తించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.శ్రీ వెంకటేశ్వర కాలనీలోని జెండా గద్దె వద్ద ఆకర్షణీయమైన చత్రపతి శివాజీ విగ్రహాన్ని వీలైనంత తొందరలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు భావితరాలకు గుర్తుండిపోయేలా ఇక్కడి ప్రాంతంలో ఫ్రీడమ్ ఫైటర్స్ స్ఫూర్తి స్థల్ పేరిట మహనీయుల విగ్రహాలను ఇక్కడ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు చిందం నరసయ్య , శివాజీ సేన బాధ్యులు కొత్తూరి శ్రీనివాస్, కన్నం సాయి కృష్ణ , కొట్టాల శ్రీనివాస్, కాదర్ల శ్రీనివాస్, కురుక్కల స్వామి, వంగల మధు, దామోదరాచారి, బూట్ల కర్ణాకర్, వెంకటరమణ బొంతల కళ్యాణ్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డాగ్ స్క్వాడ్ "సింధు" చేరిక

**జిల్లా ఎస్పీ**



**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్‌కు ప్రత్యేక శిక్షణ పొందిన ఎక్స్‌ప్లోసివ్ గుర్తింపు శునకం "సింధు" ను కేటాయించిన సందర్భంగా, డాగ్ హ్యాండ్లర్ పీసీ 2752 కిషోర్ జిల్లా ఎస్పీ డి.జానకి ని మర్యాదపూర్వకంగా కలిశారు.

మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో 8 నెలల కఠిన శిక్షణ పూర్తి చేసిన "సింధు" పేలుడు పదార్థాల గుర్తింపులో ప్రత్యేక నైపుణ్యం సాధించి జిల్లా భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయనుంది.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఆర్ఐ అడ్మిన్ కృష్ణయ్య పాల్గొన్నారు. జిల్లా పోలీస్ బలగాల సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా డాగ్ స్క్వాడ్ బలోపేతం కీలకమని అధికారులు పేర్కొన్నారు. సింధు" చేరికతో భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా అమలవుతూ ప్రజల రక్షణలో పోలీస్ శాఖకు అదనపు బలం చేకూరనుంది.

## మాటేగాం పాఠశాలకు రూ.25 లక్షల కాంపౌండ్ వాల్ శంకుస్థాపన

**ఇన్నార్జియస్ నిధులతో పనులకు శ్రీకారం**

**ఎమ్మెల్యే రామారావు పటేల్‌కు గ్రామస్తుల కృతజ్ఞతలు**





**నిర్మల్ జిల్లా/ భైంసా, అక్షిత బ్యూరో:** నిర్మల్ జిల్లా, భైంసా మండలం మాటేగాం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలకు రూ.25 లక్షల వ్యయంతో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు గ్రామపంచాయతీ సర్పంచ్ కదం శ్యామ్ రావు పటేల్ శంకుస్థాపన చేశారు. ఇన్నార్జియస్ నిధులతో చేపట్టనున్న ఈ పనులు పాఠశాల భద్రతకు తోడ్పడనున్నాయని తెలిపారు.

ఈ సందర్భంగా సర్పంచ్ కదం శ్యామ్ రావు పటేల్ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం మంజూరు చేసిన నిధులకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం మరిన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ సంఘం కార్యదర్శి పండిత్రావ్ పటేల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.వి. రమణారావు, ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మండల కేంద్ర పరిరక్షణకు

# జేఏసీ రిలే నిరాహార దీక్షలు

**మండల కేంద్రం తరలింపు ప్రయత్నాలను ఖండిస్తూ భారీ నిరసన కార్యక్రమం**

**బీసీ ఎస్సీ ఎస్టీ అన్ని రాజకీయ పార్టీలు సంఘీభావంతో ఐక్య పోరాటం**

**గ్రామ సర్పంచ్ ధర్మ సమాజ్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నేతల మద్దతు**

**మండల ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ భవనాలు కేంద్రంలోని నిర్మించాలని డిమాండ్**

**ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని జేఏసీ హెచ్చరిక**

**స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు జోక్యం చేసుకొని న్యాయం చేయాలని విజ్ఞప్తి**



**నాగారం అక్షిత న్యూస్ :** నాగారం మండల కేంద్ర పరిరక్షణకు బిసి, ఎస్సీ, ఎస్టి జెఏసి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం. నాగారం మండల కేంద్రాన్ని పక్క గ్రామాలకు తరలించాలనే ప్రయత్నాలను ఖండిస్తూ, బిసి, ఎస్సీ, ఎస్టి జేసి ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలు, యువజన సంఘాల మద్దతుతో గురువారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. జేఏసీ జిల్లా కన్వీనర్ డి. విజయరామరాజు నాయకత్వంలో మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ గుంటకండ్ల రామచంద్రారెడ్డి, ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు సూరపెల్లి సైదులు, హాజరై దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగారం మండల ప్రజల సౌకర్యార్థం అన్ని ప్రభుత్వ భవనాలు మండల కేంద్రంలోని నిర్మించాలని స్పష్టం చేశారు. మండలాన్ని రాజకీయ కక్షలతో పక్క గ్రామాలకు తరలించడం ప్రజల అభివృద్ధికి తీవ్ర ఆటంకం అని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మండల అభివృద్ధికి కృషి చేయాలని, ప్రజలకు అన్యాయం జరగకుండా చూడాలని కోరారు. ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి కార్యాలయాల నిర్మాణాన్ని ఆలస్యం చేస్తే రిలే నిరాహార దీక్షలను మరింత విస్తరించి ప్రజా ఉద్యమంగా మలుస్తామని వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్పష్టం చేశారు. డి. విజయరామరాజు మాట్లాడుతూ మండల ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాలని, ప్రజల సౌకర్యాల కోసం మండల కేంద్రాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమం శాంతియుతంగా కొనసాగుతుందని, ప్రజల మద్దతుతో తుది విజయం సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూరం మణి వెంకన్న, మాజీ సర్పంచ్ గుండగాని అంబయ్య, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కడారి సోమయ్య, గ్రామ ఉపసర్పంచ్ వంగూరి అంజయ్య, జేఏసీ నాయకులు చిప్పలపెల్లి నాగార్జున, చిప్పలపెల్లి నర్సయ్య, సోమయ్య, రాములు, నర్సయ్య, ఉప్పలయ్య, వెంకన్న, శివాలయ కమిటీ అధ్యక్షులు బొబ్బలి లింగమల్లు, ఎస్టి నాయకులు నిమ్మ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

శుక్రవారం | 20| ఫిబ్రవరి | 2026

## శ్రీ శక్తి మహిళా సమైక్య భవన నిర్మాణకి స్థలదాత పోతుగంటి సోమేశ్వరావు (లిఫ్ట్ చైర్మన్)



**అక్షిత న్యూస్ మునగాల:** మునగాల మండలంలోని గణపవరం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న శ్రీ శక్తి మహిళా సమైక్య భవనానికి గ్రామ సర్పంచ్ అమరబోయిన మట్టయ్య, శంకుస్థాపన చేశారు.స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పి ఎ ఎస్ ఎస్ చైర్మన్ చంద్రయ్య పి ర్ ఏ ఇ వసంత మేడం ఏపీఓ , ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో జిల్లాలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి...

**జిల్లా కలెక్టర్ కె .హరిత**



**ఆసిఫాబాద్. అక్షిత బ్యూరో:** వేసవిలో జిల్లా వ్యాప్తంగా తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం సమీకృత కలెక్టరేట్ భవనంలోని తన చాంబర్లో వేసవిలో తాగునీటి సరఫరా పై మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో తాగునీటికి ఇబ్బందులు కలగకుండా ముందస్తు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. సిర్పూర్ యు, లింగాపూర్, తిర్యాణి మండలాలలోని మారుమూల గిరిజన గ్రామాలకు నీటి సరఫరాను సక్రమంగా అందించేందుకు పైపులైన్లు,పంప్ హౌస్ లకు మరమ్మత్తులు చేయాల్సి ఉంటే నెలలోగా పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.కెరమెరి మండలంలోని ధనోరా వద్ద డబ్ల్యూపిటి పాయింట్ నిర్మాణ పనులను ఏప్రిల్ లోగా పూర్తి చేసి ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలన్నారు.గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి నీరు అందించే కార్యక్రమంలో భాగంగా పైప్ లైన్,ఓవర్ హెడ్ ట్యాంకులు,చేతి పంపులు,బోరు బావులను అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.సంబంధిత అధికారులు ప్రజలకు సకాలంలో తాగునీరు అందించి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఈ ఈ రాకేష్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ సిద్ధిఖ్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా పెన్షనర్స్ డే

**విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికే సంఘం కట్టుబడి ఉంటుంది**

**సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సబ్బయ్య,వేణు**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల సాధనలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులసంఘం(టిఎస్.జిఆర్.ఇఎ) పెన్షనర్ల తరపున నిలచి ఉంటుందని ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుబ్బయ్య,వేణుఅన్నారు.గురువారం సత్తుపల్లి లోని సంఘ కార్యాలయ భవనంలో యూనిట్ స్థాయిలో పెన్షనర్ల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేశవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ హెల్త్ కార్డ్ ల విషయంలోఉద్యోగులకు,పెన్షనర్లకు అనేక సందేహాలున్నాయనీ వాటన్నిటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వంతో చర్చిస్తామని వారు అన్నారు.రిటైరైన వారికి రావలసిన బకాయిలు చాలా వరకు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయనీ ఈ మార్చి మాసాంతం లోగా ప్రభుత్వం చర్యలు తీసుకోనట్లయితే టిఎస్ జిఆర్ ఇఎ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తుందని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంఘ అధ్యక్ష కార్యదర్శులువెస్లీ, కోటేశ్వరరావులు మాట్లాడుతూ ఈ నెలలోనే రాష్ట్ర సంఘఎన్నికలు ఉన్నాయనీ,ఎన్నికల అనంతరం ఏర్పాటయ్యే కొత్త కమిటీ ఉద్యమ కార్యాచరణ నిర్ణయం తీసుకునేలా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల సంఘాలు కృషిచేస్తాయని హామీ ఇచ్చారు.పెన్షనర్స్ డే సందర్భంగా జరిగిన సమావేశంలో తొలుత కార్యదర్శి నివేదికను ఏయస్.ప్రకాశరావు, ఆర్థిక నివేదికను జి.కృష్ణయ్య ప్రవేశ పెట్టారు.సంతాప తీర్మానాలు బూరుగు దాసు,సాధారణంగా తీర్మానాలను డి.కృష్ణయ్య ప్రకటించారు.అనంతరం ఇటీవలి సంవత్సర కాలంలో ఉద్యోగ విరమణ చేసిన వివిధ శాఖల విశ్రాంత ఉద్యోగులను శాలువా,జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిన శుభాకాంక్షల సందేశాన్ని అధ్యక్షుడు కేశవరెడ్డి చదివి వినిపించారు. సంఘానికి పది వేల రూపాయల విరాళాన్ని పెన్షనర్స్ డే సందర్భంగా అందచేసిన విశ్రాంత ఉపాధ్యాయిని భూలక్ష్మిని అభినందించారు. కార్యక్రమంలో టిఎస్ జిఆర్ ఇఎ జిల్లా నాయకులు చెంచిరెడ్డి,కృష్ణారెడ్డి, ఉపేంద్రరావు,సత్తుపల్లి యూనిట్ నాయకులుదాసు, నర్సయ్య, సాంబశివరెడ్డి, రామిశెట్టిసుబ్బారావుఅద్దంకి వెంకటరత్నం, డి.కృష్ణయ్య, వాణి, కమలకుమారి, సీతారామమ్మ, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## గేట్స్ ఫౌండేషన్ సహకారంతో

# వెనుకబడిన జిల్లాలకు మరిన్ని సేవలు

**నీతి అయోగ్ సి ఈ ఓ సుబ్రహ్మణ్యం**




**ఆసిఫాబాద్. అక్షిత బ్యూరో:** నీతి అయోగ్ ద్వారా గెట్స్ ఫౌండేషన్ సహకారంతో వెనుకబడిన జిల్లాలకు మరిన్ని సేవలు అందించడం జరుగుతుందని నీతి అయోగ్ సి ఈ ఓ సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం న్యూఢిల్లీలోని నీతి అయోగ్ ప్రధాన కార్యాలయం నుండి వర్చువల్ ద్వారా గేట్స్ ఫౌండేషన్ సి ఈ ఓ బిల్ గేట్స్, ఇతర కార్యదర్శులతో కలిసి నీతి తారా పథకాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నీతి అయోగ్ సి ఈ ఓ మాట్లాడుతూ దేశంలోని 340 పైగా జిల్లాలలో ఆకాంక్షిత జిల్లాలు, బ్లాక్ లో నీతి



అయోగ్ ద్వారా సంపూర్ణత అభియాన్ క్రింద విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళ శిశు సంక్షేమం, మహిళలకు రివాల్వింగ్ ఫండ్ వంటి వాటిని చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో మౌలిక వసతులు, బాలికలకు ప్రత్యేక మూత్రశాలల నిర్మాణం, అంగన్వాడీలలో వసతుల కల్పన, పౌష్టిక ఆహారం, శామ్ మామ్ కార్యక్రమాలు నిర్వహించడం, గ్రామీణ ప్రాంతాలలో హైపర్ టెన్షన్, మధుమేహం, క్షయ వంటి వ్యాధుల నిర్మూలన, వ్యవసాయ రంగ అభివృద్ధి వంటి కార్యక్రమాలు నీతి అయోగ్ ద్వారా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో మరిన్ని మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆకాంక్షిత జిల్లా, ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమాలలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి వాసుదేవరెడ్డి, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ధీశాలి ఛత్రపతి శివాజీ

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**

**షాద్ నగర్ మున్సిపాలిటీ శివాజీ చౌక్ వద్ద ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో వేడుకలు**

**వేడుకల్లో బీజేపీ నేతలు శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, విష్ణు వర్ధన్ రెడ్డిలు**

**శివాజీ జయంతి సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** తన మతాన్ని కాపాడుకుంటూ, పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు, ధీశాలి ఛత్రపతి శివాజీ మహారాజ్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ అన్నారు. గురువారం షాద్ నగర్ మున్సిపాలిటీ శివాజీ చౌక్ వద్ద ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే శంకర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్,

కౌన్సిలర్లు సంతోషి బాయ్ చందు, కలంకార్ దిలీప్, బచ్చలి నరేష్, గోపాల్, అదేవిధంగా బిజెపి నేతలు అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, ఆరెకటిక సంఘం అధ్యక్షులు నర్సింగ్, నవీన్, ప్రసాద్, అరుణ్, దుర్గేశ్, ప్రకాష్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు నివాళులర్పించారు. అనశీతరం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాని అందరూ కలిసి ఆయన ప్రారంభించారు. అదేవిధంగా పలువురు నాయకులు హాజరై కార్యక్రమాన్నీ ఉదేశించి మాట్లాడుతూ.. భారత చరిత్రలో అత్యంత ప్రసిద్ధమైన యోధుడు, రణనీతి నిపుణుడు, న్యాయవంతమైన పరిపాలకుడు. ఆయన జీవితం ధైర్యం, త్యాగం, స్వాతంత్ర్య ఆకాంక్షలకు ప్రతీక అని పలువురు కొనియాడారు. శివాజీ ఆ ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వశీ, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, బీజేపీ నేతలు శ్రీవర్ధన్ రెడ్డి, అంధే బాబయ్య, విష్ణు వర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు సంతోషి బాయి చందూలాల్, గోపాల్, కలంకార్ దిలీప్, బచ్చలి నరేష్, శంకర్, మనీష్, సుదర్శన్ గౌడ్, శ్రీశైలం గౌడ్, ఆరె కటిక సంఘం అధ్యక్షులు నర్సింగ్, నవీన్, ప్రసాద్, సభ్యులు చందులాల్, ప్రకాష్ అరుణ్ కుమార్ దుర్గేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిగా యువత ముందుకు సాగాలి

**ఎమ్మెల్యే కోవ లక్ష్మి**



**ఆసిఫాబాద్. అక్షిత ప్రతినిధి:** చత్రపతి శివాజి మహారాజ్ స్ఫూర్తిగా యువత ముందుకు సాగాలని ఎమ్మెల్యే కోవా లక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్‌లో శివాజి మహారాజ్ జయంతి ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలు, అపూర్వమైన పరిపాలనా దక్షత, ప్రజల పట్ల ఉన్న నిబద్ధత నేటి తరానికి శాశ్వత స్ఫూర్తి అన్నారు. దేశ స్వాభిమానం కోసం, ధర్మ పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది అన్నారు.

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన శివాజీ మహారాజ్ ఆలోచనలు యువతలో దేశభక్తిని, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. ఆయన ఆశయాలను మన జీవితాల్లో ఆచరణలో పెట్టినప్పుడే జయంతి ఉత్సవాలకు నిజమైన అర్థం వస్తుందనీ ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోలే బిక్కాజీ, సంఘం నాయకులు జీవన్, కమలాకర్, బీఆర్ఎస్ నాయకులు పోటు శ్రీధర్ రెడ్డి, కర్నాతం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రామకృష్ణ పరమహంస జయంతి వేడుకలు

**సుప్రభాత సేవ,మహా మంగళహారతి పూజలతో ఆధ్యాత్మిక వాతావరణం**

**వైరాగ్య భావాలతో జీవన మార్గం చూపిన మహనీయుడు రామకృష్ణ పరమహంస**



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** భౌతిక కష్ట సుఖాలను సమస్థితిలో పాలు నీళ్లలా వేరుచేసి అనుభవించేలా వైరాగ్య భావాలను ప్రబోధించిన రామకృష్ణ పరమహంస బోధనలు మనందరికీ ఆదర్శనీయమని విద్యావేత్త ఊరబావి వెంకటరెడ్డి,శ్రీరామకృష్ణ సేవాసమితి కార్యదర్శి అంజప్ప అన్నారు. గురువారం మండలంలోని మద్దెల్ బీడ్ గ్రామంలో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రామకృష్ణ పరమహంస జయంతి వేడుకల సందర్భంగా నగర సంకీర్తన సుప్రభాత సేవ,మహా మంగళ హారతి పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. రామకృష్ణ పరమాంస బోధనలు,సామాజిక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను కొనియాడారు.అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో సేవ సమితి సభ్యులు గోపాల్, కృష్ణ, మోహన్ నరసింహులు, తిరుమలేష్,సాయిరెడ్డి, ఆనందు,వెంకట్ రాములు, డాక్టర్ రఘు,బాలప్ప, భీమమ్మ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి గ్రామ పరిధిలో విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తారని,సూపెర్డెంట్ ఆఫ్ ఇంజనీర్‌కు వినతి

**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** నారాయణపేట విద్యుత్ సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ (ఎస్ ఈ) నవీన్ ని కలిసి ఉట్కూరు మండలం కొత్తపల్లి గ్రామం నందు విద్యుత్ లో వోల్టేజ్ గురించి,గ్రామంలోని వివిధ వ్యవసాయ బోర్లకు విద్యుత్ కనెక్షన్లు ఉన్న కర్రలపై విద్యుత్తు లైన్లు తీసుకోవడం వల్ల ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది కావున లూజ్ లైన్లో సిమెంటు స్తంభాలు అమర్చి రైతులకు విద్యుత్ పరికరాలను అమర్చి నాణ్యమైన విద్యుత్తు అందించగలరని కోరడం జరిగినది అదేవిధంగా గ్రామంలో కొన్ని వీధుల వెంబడి ఇండ్లపై వైర్లు లూజు లైన్ ఉన్న సందర్భంగా ప్రత్యేకంగా స్తంభాలు ఏర్పాటుచేసి విద్యుత్ కనెక్షన్లు సరి చేయగలరని కోరారు.చాలా రోజుల నుండి స్థానిక ఏఈని ,ఏడిని రెండు సంవత్సరాల నుండి దృష్టికి తీసుకువచ్చారు.ఇట్టి విషయాన్ని ఏడిఈ ని కోరారు. వెంటనే మరమ్మత్తులు చేసి గ్రామాన్ని ఎలాంటి ఆటంకం లేకుండా విద్యుత్తు సరఫరా చేసి మాకు న్యాయం చేస్తారని గ్రామ సర్పంచ్ ఆర్.నర్సిములు



ఆధ్వర్యంలో భారతీయ కిసాన్ సాంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి బ్యాంకు,జిల్లా సహకార దర్శి మహిపాల్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు బాపన్ పల్లి రాము వై.బాల్ రాం,కురువ సుధాకర్ వినతి పత్రం ద్వారా గ్రామ కమిటీ తీర్మానం ద్వారా సమస్యని దృష్టికి తీసుకువచ్చారు.ఆయన సానుకూలంగా సమస్యని పరిష్కరించడానికి తొందరలోనే అన్ని విధాల సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## జిల్లా కేంద్రంలో పారిశ్రామికవేత్తలకు పీఎంఈజీపీ,ఎంఎస్ఎంఈ అవగాహన కార్యక్రమం

**ప్రభుత్వ పథకాలతో స్వయం ఉపాధి అవకాశాలు పెంచుకోవాలి - ఐ పి ఓ నర్సింగ్ రావ్**



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో పీఎంఈజీపీ,ఎంఎస్ఎంఈ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ ఐపీఓ నర్సింగ్ రావు ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ..యువత మరియు ఆసక్తి గల పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్, ఈడీసీ మేనేజర్ నవీన్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ నవీన్ కుమార్,పీఎంఎఫ్ఎంఈ డీఆర్పీ యశ్వంత్ పాల్గొని పారిశ్రామికవేత్తలకు విలువైన సమాచారం అందించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా అమలవుతున్న పీఎంఈజీపీ పథకం మార్గదర్శకాలు, అర్హతలు,సబ్సిడీ వివరాలు, పరిశ్రమల స్థాపనకు లభించే ప్రయోజనాలను ఆసక్తి గల పారిశ్రామికవేత్తలకు వివరించారు.అలాగే చిన్న, మధ్య తరహా పరిశ్రమలు స్థాపించడానికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ఈ సందర్భంగా బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు అవసరమైన లోన్ అప్లికేషన్ విధానాలు,డాక్యుమెంట్లు, అనుమతుల ప్రక్రియపై ఉన్న సందేహాలను లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ్ కుమార్ నివృత్తి చేశారు.పరిశ్రమల ప్రారంభంలో ఎదురయ్యే సమస్యలకు జిల్లా పరిశ్రమల కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని అధికారులు భరోసా ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమం పారిశ్రామికవేత్తలకు ఎంతో ఉపయోగకరంగా మారిందని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.

## స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన గొట్టుముక్కల పెద్ద భాస్కరరావు



**కూకట్ పల్లి:** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు ఆధ్వర్యంలో, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు, (248) డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల (ప్రైమరీ స్కూల్) దగ్గర, ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,121 కూకట్ పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ రావు, 122 వివేకానంద డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు వచ్చి ఆంజనేయ స్వామి గుడిలో పూజలు నిర్వహించారు, అనంతరం కేకు కట్ చేసి స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ,సీనియర్ బిఆర్ ఎస్ నాయకులు టి.నర్సింలు, ప్రగతి నగర్ మాజీ అధ్యక్షులు గణపతి,మాచర్ల భద్రయ్య,కాసిం యాదవ్,పరమేష్ గౌడ్,రాములు,బిఆర్ఎస్ నాయకులు,మహిళలు, కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సహకారం కానున్న నిరుపేదల స్వగృహ స్వప్నం

**లబ్ధిదారులకు డబల్ ధమాకా..**

**మార్చ్ మొదటి వారంలో డబల్ బెడ్ రూముల పంపిణీ..**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటన..**

**తాగునీరు, విద్యుత్, ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు..**

**డబుల్ బెడ్ రూమ్ లను అధికారుల బృందంతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే..**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** ఒక ప్రభుత్వం నిర్మించింది కానీ పంచలేదు.. మరో ప్రభుత్వం ఇప్పటిదాకా స్పందించలేదు.. దీనితో భారీ ఎత్తున రెండు పడకల ఇల్లు నిర్మించినప్పటికీ అందుకోలేని పరిస్థితి లబ్ధిదారులది. ఇక ఎలాంటి జాప్యం లేకుండా వారికి ఇంటిని ఇవ్వాలి.. వారి స్వప్నాలను సాకారం చేయాలి అన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రంగంలోకి దిగారు. ఇంతకుముందే అక్కడ మురుగు కాల్వ పనులు, తాగునీటి పనులు, విద్యుత్ సమస్యలు, ఇతర మరమ్మత్తుల నిమిత్తం నిధులు అందజేసిన ఆయన గురువారం పనులను పరిశీలించారు. మార్చి మొదటి వారం కల్లా లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వడం జరుగుతుందని, ఈలోపే ఇక్కడ మిగిలిపోయిన



కార్యక్రమాలు అన్నిటిని పూర్తిచేసి సంసిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

**ఇదీ మొదలు..**

షాద్ నగర్ పరిధిలో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం గత ప్రభుత్వ హయాంలో మొదలై అప్పుడే పూర్తయింది. అయితే ఇక్కడ మిగతా మరమ్మత్తులు పనులు పూర్తి చేయడంలో జరిగిన జాప్యం, ఆ తరువాత ఎన్నికలు రావడంతో గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల నిర్మాణం పూర్తయి, లబ్ధిదారుల ఎంపిక జరిగినప్పటికీ పంపిణీ జరగలేదు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇక్కడికి వచ్చిన అప్పటి మంత్రి కేసీఆర్ కొద్ది మందికి మాత్రమే పట్టాలు ఇచ్చారు. మిగతా వారికి ఎన్నికల తర్వాత ఇవ్వాలని నిర్ణయించారు. కానీ అన్యూన్యంగా గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం, ఇక్కడ కూడా ఎమ్మెల్యేగా ఉన్న అంజయ్య యాదవ్ ఓటమికి గురి కావడంతో ఇల్లు పంపిణీ ఆగిపోయింది. కట్ చేస్తే..

**రంగంలోకి వీర్లపల్లి..**

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ ఇక్కడ కాలువల వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, చాలా ఇండ్లు తలుపులు, కిటికీలు ఊడిపోయి శిథిలావస్థకు చేరడం, తాగునీటి వ్యవస్థ లేకపోవడం తదితర సమస్యలను అధికారంలోకి వచ్చాక మొదటి ఏడాది పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇక్కడ సదుపాయాల కల్పన కోసం నిధులు మంజూరు చేశారు. గత ఏడాది నుంచి పనులు కొనసాగుతున్నాయి. గత ఏడాది చివరలో ఇక్కడ తాగునీటి వ్యవస్థను కూడా ఎమ్మెల్యే స్వయంగా ప్రారంభించారు. ప్రస్తుతం ఆ పనులన్నీ చివరి దశలో ఉన్నాయి. అయితే గురువారం జరుగుతున్న పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మార్చి మొదటి వారంలో ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులకు పంపిణీ జరుగుతుందని, ఈలోపు కచ్చితంగా పనులు పూర్తి చేయాలని ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ, విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పురపాలక చైర్మన్ అగునూరు బస్వం, వైస్ చైర్మన్ అందేమోహన్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

**కల సాకారమవుతున్న వేళ..**

సొంత ఇల్లు ప్రతి ఒక్కరికి ఒక కల.. ఆ తల నెరవేర్చుకోలేని స్థాయి ఉన్న నిరుపేదలకు ప్రభుత్వాలు ఇండ్లు నిర్మించి ఇస్తున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒకవైపు ఇందిరమ్మ ఇల్లు, మరోవైపు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో లబ్ధిదారులకు డబల్ ధమాకా అన్నట్టుగా ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇందిరమ్మ ఇల్లు పూర్తయి చేతికొచ్చే దశలో కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎటు తేలక పోవడం కొంత ఆందోళన మిగిల్చింది. ఎట్టకేలకు డబుల్ బెడ్ రూమ్ లో పంపిణీకి ఎమ్మెల్యే గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో లబ్ధిదారుల ఆశ నెరవేరనుంది.

## ఘనంగా మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:** కూకట్ పల్లి వై జంక్షన్ అంబేద్కర్ సర్కిల్ దగ్గర కూకట్ పల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు బొట్టు విష్ణు ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా సీనియర్ టిఆర్ఎస్ నాయకురాలు ఎడ్ల కవిత మాట్లాడుతూ అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలే పరిష్కార దేంగా పనిచేస్తున్న కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శారద,సుమ, దగ్గుపాటి వెంకటేష్,లక్ష్మణ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న దేవా భూషణం



**కూకట్ పల్లి,అక్షిత ప్రతినిధి:** చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవభూషణం. గురువారం దిన బంధు కాలనీ చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవ భూషణంకు శాలువతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా దేవ భూషణం మాట్లాడుతూ ధర్మం ధైర్యం స్వాబిమాణాలకు ప్రతీకగా నిలిచిన మహా నాయకుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మహేందర్ నాయక్,చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు బాలు, మీసారాజు,అజయ్,చత్రపతి శివాజీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.